క్లుప్తంగా

గూడెం ఎస్ఐగా నాగరాజు

తాడేపల్లిగూడెం: తాడేపల్లిగూడెం పట్టణ సబ్ ఇనస్పెక్టర్‌గా పి.నాగరాజు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎస్ఐ ఇటీవల రూరల్ ఎస్ఐగా బదిలీఅ య్యారు. పట్టణంలో శాంతి భద్రతల కృషికి తన వంతు కృషి చేస్తానని కొత్త ఎస్ఐ నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

హర్ ఘర్ తిరంగా సంబరాలు

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలో బుధవారం బీజేపీ, ఏబీవీపీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగ అభియాన్ యాత్ర నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు నార్ని తాతాజీ, బీజేపీ నాయకులు టి.భోగేశ్వరరావు, పసుపులేటి రామారావు, నరిశే సోమేశ్వరరావు, కంచుమర్తి నాగేశ్వరరావు, తుమరాడ చిన్న, దొంతకుర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పెంటపాడు: హర్‌ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం ముదునూరు గ్రామంలో జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. దేశానికి స్వాతంత్ర్యం అందించిన మహనీయులను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాల్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు దత్తు ప్రసాద్, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.


పెంటపాడు: ముదునూరు జెడ్పీ స్కూల్‌లో హర్‌ఘర్ ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు


తణుకు టౌన్ తేతలిలో 100 మీటర్ల జాతీయ జెండాతో గ్రామంలో ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

సమరయోధుల త్యాగాలు చిరస్మరణీయం

తణుకు టౌన్: స్వాతంత్ర్య కోసం త్యాగాలను చేసిన సమరయోధులను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని ఎంపీడీవో కిరణ్‌కుమార్ తెలిపారు. తణుకు మండలంలోని వివిధ పాఠశాలలో హర్ ఘర్ తిరంగా యాత్ర కార్యక్రమాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 100మీటర్ల భారీ జాతీయ జెండాతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ కోటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ సరెళ్ల క్రాంతి ప్రియ, సరెళ్ల సతీష్, మండల బీజేపీ అధ్యక్షుడు దాసరి వెంకట స్వామి,హెచ్ఎం, సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

తణుకు టౌన్: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని తణుకు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీవో బీఎంఎస్ ప్రమోదిని కుమారి చెప్పారు. బుధవారం మండలంలోని మండపాక గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన మిషన్ శక్తి 100 రోజుల కార్యక్రమంలో భాగా మహిళలకు చట్టాలపై అవగాహన కల్పించారు. మహిళలపై జరిగే లైంగిక దాడుల గురించి, చిన్నారులపై గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌ల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కృష్ణకుమారి, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, మహిళలు, కిషోర బాలికలు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అడ్డుకోవాలి

తాడేపల్లిగూడెం రూరల్: బాల్య వివాహాలను అడ్డుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తహసీల్దార్ ఎం.సునీల్‌కుమార్ అన్నారు. బుధవారం తాడేపల్లిగూడెం మండల ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో బాల్య వివాహాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో విశ్వనాథ్ మాట్లాడుతూ బాల్య వివాహాలపై గ్రామస్థాయిలో సీఎంపీవోలు తక్షణమే స్పందించాలని, బాధ్యతగా వ్యవహరించాలన్నారు. తాడేపల్లిగూడెం ఐసీడీఎస్ సీడీపీవో టి.లక్ష్మీ సరస్వతి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు డి.ఎస్తేరు రాణి, జి.బేబి, కే.శ్రీదేవి, దుర్గాభవాని, కే.వి శాలాక్షి తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సందడి


తణుకు అర్బన్: తణుకు ఏకేటీపీ పాఠశాల ప్రాంగణంలో జెండాలు కడుతున్న విద్యార్థులు


పెంటపాడు: పట్టణంలో విక్రయాలకు సిద్ధం చేసిన జాతీయ జెండాలు

తణుకు అర్బన్: భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుక సంబరాలకు తణుకు ముస్తాబైంది. ఎన్నో పోరాటాలు, ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా ఏర్పడ్డ స్వాతంత్ర్యాన్ని యువత గుర్తుచేసుకుంటూ సంబరాలు చేసుకుంటుంది. 77 సంవత్సరాల భారత స్వాతంత్ర్య దినోత్సవానికి సంబంధించి తణుకులో యువత ద్విచక్ర వాహనాలకు మువ్వన్నెల జెండాలను అమర్చుకుని ప్రయాణాలు చేస్తున్నారు. ముఖ్యంగా బుధవారం పాఠశాలల్లోను, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, వ్యాపార సంస్థల్లోను, వాహనాలను మువ్వన్నెల జెండాలతో అలంకరణలు చేపట్టారు. తణుకులో మునిసిపల్, మండల పరిషత్, తహసీల్దార్, వ్యవసాయ శాఖ, ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో గురువారం నిర్వహించే జెండా పండుగకు సర్వం సిద్ధం చేశారు.

కిటకిటలాడిన దుకాణాలు....

తణుకు రాష్ట్రపతి రోడ్డు, వేల్పూరు రోడ్డు, సొసైటీ రోడ్డు, ఉండ్రాజవరం రోడ్డులతోపాటు వీధుల్లో వివిధ దుకాణాలు, ఫ్యాన్సీ దుకాణాల్లో మువ్వన్నెల జెండాలతోపాటు చేతికి తగిలించుకునే రిబ్బన్‌లు, జేబుకు పెట్టుకునే బ్యాడ్జ్‌లు, వాహనాలకు ఏర్పాటుచేసుకునేందుకు జెండాలను అమ్మకాలు చే స్తున్నారు. జెండా సామాగ్రి కొనుగోలు చేసేందుకు ఆయా దుకాణాల వద్దకు చిన్నారులు, యువత అధికసంఖ్యలో తరలివచ్చి కొనుగోళ్లకు ఉత్సాహం చూపించారు. దీంతో ఆయా దుకాణాలు కిటకిటలాడాయి.

సందడే సందడి

పెంటపాడు: మండలంలో స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని పలు దుకాణాలు సందడిగా మారాయి. విద్యార్థులకు దేశభక్తిపూరిత వేషాలు వేసేందుకు వీలుగా వస్త్ర దుకాణాలలో పలువురి దేశ నాయకుల వస్త్రాలు, జెండాలను పోలిన టీ షర్టులు, యువతుల దుస్తులు, జెండాలు డిస్‌ప్లే పెట్టారు. పలు ఫ్యాన్సీ దుకాణాలలో, రోడ్డుపై బాడ్జిలు, టోపీలు, పూల షాపులలో పూల బొకేలతో పాటు, జెండాలో మూడు రంగులను పోలిన దండలు తయారీ, కొనుగోలు ముమ్మరంగా సాగింది. గూడెం పలు ప్రాంతాలలో ఈ దృశ్యాలు అగుపించాయి.

రెండు గేదెలు అపహరణ.. కేసు నమోదు

తణుకు: తణుకు మండలం వేల్పూరు గ్రామంలోని ఒక డైరీ ఫాంలో గుర్తు తెలియని వ్యక్తులు రెండు గేదెలను అపహరించుకుపోయినట్లు యజమాని ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు తణుకు రూరల్ ఎస్సై ఏజీఎస్ మూర్తి తెలిపారు. అత్తిలి మండలం బల్లిపాడు గ్రామానికి చెందిన ఆకుల మారుతి అయ్యన్నరావు వేల్పూరు గ్రామంలో డైరీ ఫాం నడుపుతూ పాలవ్యాపారం చేస్తున్నారు. రెండు రోజుల క్రితం రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు వ్యానుతో డైరీ ఫాంలోకి ప్రవేశించి రెండు గేదెలన అపహరించుకుపోయారు. దీనిపై అయ్యన్నరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

గ్రామాల అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేయాలి


ఇరగవరం ఎంపీడీవో కార్యాలయంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్

ఇరగవరం: గ్రామాల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్ తెలిపారు. ఇరగవరం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కొప్పిశెట్టి అలివేలు మంగతాయారు అధ్యక్షతన బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్ మాట్లాడుతూ మండలంలో అభివృద్ధి పనులపై అధికారులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. గ్రామాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా వైద్యాధికారుల సూచనల మేరకు సర్పంచ్‌లు పారిశుద్ధ్య పరిస్థితిని మెరుగుపర్చుకోవాలన్నారు. పార్టీలతతీంగా నియోజవర్గ అభివృద్ధికి అందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ, జెడ్పీటీసీ పంపన అంజిబాబు, మండలంలోని ఎంపీటీసీలు, గ్రామ సర్పంచ్‌లు, ఎంపీడీవో వి రంగమ్మ రెడ్డి, తహసీల్దార్ ఎం సుందర్ రాజు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

చెత్త నుంచి సంపద తయారీకి శ్రద్ధ తీసుకోవాలి

తాడేపల్లిగూడెం రూరల్: మండల పరిషత్ సమావేశ మందిరంలో గత మూడు రోజులుగా సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమం బుధవారం ముగిసింది. ఎంపీడీవో విశ్వనాథ్, ఈవోపీఆర్‌డీ ఎం.వెంకటేష్ ఆధ్వర్యంలో వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ ఈవో కే.శ్రీనివాసరెడ్డి పంచాయతీ రాజ్ చట్టం గురించి సర్పంచులు, కార్యదర్శులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ముప్పిడి సూర్యకుమారి, ఉండ్రాజవరపు చంద్రిక, పంచాయతీ కార్యదర్శులు రవిచంద్ర, ఫణి, వాణి, శ్రీనివాస్, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

కొనసాగిన శిక్షణ తరగతులు

తణుకు టౌన్: గ్రామాల అభివృద్ధికి సర్పంచ్‌లు, కార్యదర్శులు కృషి చేయాలని ఎంపీడీవో కే కిరణ్ కుమార్ కోరారు. బుధవారం తణుకు మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని సర్పంచులు, గ్రామ కార్యదర్శులకు నిర్వహించిన ముగింపు శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా మూడు రోజుల పాటు శిక్షణ కార్యక్రమాల గురించి వివరించారు. ఈకార్యక్రమంలో ఈవోపీఆర్డీ ఏఎస్ఆర్ కోటేశ్వరరావు, మండలంలోని గ్రేడ్ 1, గ్రేడ్ 5 గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.